అబద్ధాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్

పార్లమెంట్ పోలింగ్ సమయం పొడిగింపు

● గద్వాల కలెక్టర్ సంతోష్

గద్వాల, మే 2 : ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సమయాన్ని పొడిగించినట్లు కలెక్టర్ సంతోష్ గురువారం ప్రకటనలో తెలిపారు. తీవ్రమైన ఎండల దృష్ట్యా ఓటర్లకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు పోలింగ్ సమయాన్ని పెంచామని, ఇంతకు ముందు ఉదయం 7 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఉండే దని ప్రస్తుతం దీనిని ఉదయం ఏడు నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు పొడిగించి పోలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలి పారు.ఎన్నికల కమిషన్ కల్పించిన ఈ అవకాశాన్ని ఓటర్లు అందరూ సద్వినియోగం చేసుకొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

పేదలకు అండగా కాంగ్రెస్

అజ్జకొల్లులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

● ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

మదనాపురం, మే 2: కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు పేదలకు అండగా ఉంటుం దని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మహబూబ్‌నగర్ పార్లమెంట్‌కు సంబంధించి కాంగ్రెస్ తరపున చల్లా వంశీచంద్ రెడ్డికి మద్దతుగా గురువారం మండలంలోని తిర్మలాయపల్లి, రామన్ పాడు, అజ్జకొల్లు గ్రామాల్లో విసృతంగా పర్యటించారు.

ఇంటింటికీ వెళ్లి చేతిగుర్తుకు ఓటేయా లని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్ర మంలో మండల నాయకులు, కార్యక ర్తలు, కాంగ్రెస్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వడదెబ్బపై ప్రజలకు అవగాహన కల్పించాలి

గద్వాలటౌన్, మే 2 : ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలు వడదెబ్బకు గురై ప్రమాదం ఉందని అందుకని ప్రజలకు వడదెబ్బపై పూర్తి అవగాహన కల్పించా లని డిప్యూటీ డీఎంహెచ్‌వో సిద్ధప్ప సూచించారు. హీట్‌వేవ్ నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో ఆశ లకు అవగాహన కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని బస్తీదవాఖానలో గురు వారం నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పలు సూచనలు చేశారు. తీవ్ర వేడిమి కార ణంగా శారీరక ఒత్తిడికి గురవుతామని, ఇది మరణానికి కారణమయ్యే ప్రమాదం ఉందన్నారు. ఇందుకు ఆరోగ్య సూత్రాలు తప్పక పాటించాలన్నారు. వదులైన దుస్తువులు, తగిన నీరు తీసుకోవాల న్నారు. ఎండ నుంచి కాపాడుకునేందుక తగు రక్షణ కవచాలను వాడాలని సూచిం చారు. ఘన పదార్థాలు, మసాల తిండ్లకు దూరంగా ఉండాలన్నారు. ఓఆర్ఎస్, మజ్జిగ, నిమ్మరసం వంటి వాటిని తాగా లని సూచించారు. తీవ్రమైన సమస్యలు తలెత్తితే వెంటనే దవాఖానకు తీసుకెళ్లి చికిత్స చేయించాలని సూచించారు. కార్య క్రమంలో డాక్టర్ మాధుర్య, డాక్టర్ రాధిక, డీపీహెచ్ఎన్‌వో వరలక్ష్మి, సూపర్ వైజర్లు, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

అన్ని పోలింగ్ స్టేషన్‌ల్లో మెడికల్ కిట్లు

● డీఎంహెచ్‌వో జయ చంద్రమోహన్

వైద్య సేవలపై అవగాహన కల్పిస్తున్న డీఎంహెచ్‌వో జయచంద్రమోహన్

వనపర్తి, మే 2 : పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో భాగంగా వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి పోలింగ్ కేం ద్రంలో మెడికల్ కిట్లను అందుబాటులో ఉంచేలా చర్యలు చేపట్టినట్లు డీఎంహె చ్‌వో జయ చంద్రమోహన్ తెలిపారు. గురువారం జిల్లా వైద్యశాఖ కార్యాల యంలో నిర్వహించిన సమీక్షా సమావే శంలో డీఎంహెచ్‌వో మాట్లాడుతూ అన్ని పోలింగ్ స్టేషన్‌లో తప్పనిసరిగా, హీట్ స్ట్రోక్ కోసం మందులు, ప్రథమ చికిత్స కిట్లను అందుబాటులో ఉంచాల న్నారు. అత్యవసర ఉపయోగం కోసం ప్రతి పోలింగ్ స్టేషన్ స్థానంలో గ్రామ స్థాయి ఆరోగ్య కార్యకర్తతో పాటు అన్ని మెడికల్ కిట్లు మాస్కులు, శానిటైజర్లు మొదలైనవి అందుబాటులో ఉంచాల న్నారు. పారా మెడికల్ స్టాఫ్ మెంబర్, ప్రతి మొబైల్ పెట్రోల్ యూనిట్, సెక్టార్ ఆఫీసర్‌తో పాటు వారి వాహనాల్లో అవ సరమైన మందులతో పాటు వెళ్లాల న్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారి రాంచందర్ రావు , డాక్టర్లు వంశీ కృష్ణ, పరిమళ , సీహెచ్‌వో మణెమ్మ, మధు, చంద్రయ్య అశ కార్య కర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి

సాయుధ చైతన్య పాఠశాల విద్యార్థులను సన్మానిస్తున్న కమాండెంట్ సాంబయ్య

ఎర్రవల్లి చౌరస్తా, మే 2: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలని పదోపటాలం కమాండెంట్ సాంబయ్య తెలిపారు. ఎర్రవల్లి చౌరస్తా పదో పటా లంలోని సాయుధ చైతన్య స్కూల్ విద్యా ర్థులు ఇటీవల విడుదలైన పదోతరగతి ఫలితాల్లో ప్రతిభ కనబరిచారు. విషయం తెలుసుకొన్న కమాండెంట్ సాంబయ్య సాయుధ చైతన్య స్కూల్ విద్యార్థులను తన చాంబర్‌లో గురువారం ఘనంగా సన్మానించి అభినందించారు. పదో తర గతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించినందుకు సాయుధ చైతన్య స్కూల్ హెచ్‌ఎం షాషావలి, సిబ్బందిని కమాండెంట్ అభినందించారు. కార్యక్ర మంలో ఆర్ఐ వెంకటేశ్వర్లు, హెచ్‌ఎం షాషావలీ, స్కూల్ ఇన్‌చార్జి ఆంజనే యులు పాల్గొన్నారు.

● బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్
● ముమ్మరంగా పార్లమెంట్ ఎన్నికల ప్రచారం

వనపర్తి, మే 2 : నిరుద్యోగులకు రూ.4వేల నిరుద్యోగ భృతి, చదువుకున్న ఆడపిల్లలకు స్కూటీలు, మెగా డీఎస్సీ అంటూ నిరుద్యోగులకు సీఎం రేవంత్‌రెడ్డి చుక్కలు చూపిస్తు న్నారని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్ పేర్కొ న్నారు. మండలంలోని రాజపేట,పెద్దతండాల్లో గ్రామ నాయ కులతో కలిసి గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేసీఆర్ గతంలోని ఇచ్చిన ఉద్యోగాలకు నేడు కాంగ్రెస్ సీఎం అపాయింట్‌మెంట్ ఆర్డర్ ఇచ్చి ఉద్యోగాలు ఇచ్చానని బీరాలు పలుకుతున్నాడ న్నారు. దివ్యాంగులకు రూ.6వేల పింఛన్, వరిధాన్యానికి బోనస్, ఒకే ఇంటిలో ఆత్తకు ఆసరా కింద రూ. 4వేలు, కోడ లికి మహలక్ష్మి కింద రూ.2500 ఇప్తానని చెప్పి ఇప్పుడు ఏదీ అడిగినా పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపిస్తే వస్తా యని బ్లాక్ మెయిల్ చేస్తున్నాడన్నారు. నియోజకవర్గంలో మాజీ మంత్రి చేసిన అభివృద్ధి తప్పా కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ఎమ్మెల్యే చేసింది ఏమీ లేదన్నారు. నడుస్తున్న పనులను బంద్ చేయడం తప్పా ఏమీ లేదన్నారు. త్వరలోనే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని జోస్యం చెప్పారు. బీఆర్ఎస్ పార్ల మెంట్ అభ్యర్థి ప్రవీణ్‌కుమార్‌ను ఎంపీగా గెలిపించడానికి ప్రజలు సిద్ధమయ్యారని, ఇంకా కాంగ్రెస్ నాటకాలు చెల్లవని తెలిపారు. కార్యక్రమంలో రాజపేట మాజీ సర్పంచ్ జ్యోతి మాధవ్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు రఘువర్ధన్‌రెడ్డి, పెద్ద తండా మాజీ సర్పంచ్ జయరాములునాయక్, చందూనా యక్, మహేశ్వర్‌రెడ్డి, కురుమూర్తి, రాము పాల్గొన్నారు.

ఆర్ఎస్పీకి భారీ మెజారిటీ ఇద్దాం

బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, పథకాలే నేటికీ కూడా కాంగ్రెస్ పాలనలో అమలవుతున్నాయని పట్టణ బీఆ ర్ఎస్ అధ్యక్షుడు పలుస రమేశ్‌గౌడ్ అన్నారు. పట్టణంలోని 27వ వార్డు సాగర, రామాలయం కాలనీల్లో బీఆర్ఎస్ నాగ ర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తర పున గురువారం బీఆర్ఎస్ పట్టణ కమిటీ ఆధ్వ ర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పథకాల గురించి వివ రిస్తూ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకునేందుకు వనపర్తి ప్రజలు కారుగు ర్తుకు ఓటేసి గెలిపించా లని కోరారు. కార్యక్ర మంలో ప్రధాన కార్యదర్శి గంధం ప ర ం జ్యో తి , ఆవుల రమేశ్ కౌ న్సి ల ర్లు బండారు కృష్ణ, కంచె రవి, నాగన్న యాదవ్ కోఆప్షన్ సభ్యులు ఇమ్రాన్, నీల స్వామి, ఉంగ్లం తిరు మల్, సూర్యవంశం గిరి, జోయెబ్ డేని యల్, నందిమల్ల సుబ్బు, సునీల్, శ్రీను, సయ్యద్ జమీల్, చిలుక సత్యం, పేట తిరుపతయ్య, వడ్డె కృష్ణ, సూర్యవంశం రామస్వామి, తోట శ్రీను, ఎరుకలి వెంకటి పాల్గొన్నారు.

రాజపేటలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వనపర్తిలో వివిధ కాలనీల్లో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బీఆర్ఎస్‌కు పెరుగుతున్న ఆదరణ

పెబ్బేరు, మే 2: బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి సీఎం కేసీఆర్‌కు రోజురోజుకు ప్రజల్లో ఆదరణ పెరుగుతోం దని పెబ్బేరు మండల బీఆర్ఎస్ నాయ కులు అన్నారు. గురువారం వారు పాత పల్లి, ఈర్లదిన్నె, బూడిదపాడు, పెంచికల పాడు గ్రామాల్లో పర్యటించి ఎంపీ ఎన్ని కల్లో కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. పెబ్బేరు మున్సిపల్ వైస్‌చైర్మన్ కరె స్వామి, మార్కెఫెడ్ డైరెక్టర్ విజయ్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో మాయ మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసింద న్నారు. అందుకే ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. నాగ ర్‌కర్నూల్ ఎంపీ స్థానం నుంచి పోటీచేస్తున్న ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ గెలిస్తే ప్రజా సమస్య లను తీరుస్తాడన్నారు. కేసీఆర్ సభలకు దినది నానికి ప్రజాదరణ పెరుగుతోందని, మెజారిటీ సీట్లు బీఆర్ఎస్ గెలుచుకుంటుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వనం రాములు, నాయకులు పెద్దింటి వెంకటేశ్, రాజశేఖర్, గోవిం దునాయుడు, వీరస్వామి, యాదగిరి, రమేశ్ పాల్గొన్నారు.

ప్రవీణ్‌కుమార్‌కు మద్దతుగా ప్రచారం

పెద్దమందడి, మే 2 : నాగర్‌కర్నూల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపిం చుకుందామని బీఆర్ఎస్ నాయకులు ఓటర్లను అభ్యర్థిం చారు. మండలకేంద్రంతోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు మద్దతుగా గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉపాధిహామీ కూలీలను కలిసి కారు గుర్తుకు ఓటేసి గెలిపిస్తే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, విద్యార్థుల భవిష్యత్ బాగుపడుతుందని ఓటర్లకు వివరిం చారు. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను గెలిపించుకొని ఎంపీగా పార్లమెంట్‌కు పంపిద్దామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు సేనాపతి, అధికార ప్రతినిధి కురుమూర్తి, ఆంజనేయులు, వెంకటన్న, రాజు, మన్యం, నర్సింహులు, విష్ణు, శివకుమార్, వెంకటస్వామి, మహేశ్ పాల్గొన్నారు.

పెద్దమందడి: ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న నాయకులు

ఎన్నికల ప్రచారంలో పెబ్బేరు నాయకులు

ఈవీఎం డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో పకడ్బందీ ఏర్పాట్లు

● నాగర్‌కర్నూల్ ఎంపీ ఎన్నికల సాధారణ పరిశీలకుడు రుచేశ్ జైవన్షీ

వనపర్తి, మే 2 : ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నిక లకు ఈవీఎం డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో ఏర్పాట్లు పకడ్బం దీగా చేయాలని నాగర్‌కర్నూలు పార్లమెంట్ ఎన్నికల సాధా రణ పరిశీలకులు రుచేశ్ జైవన్షీ సూచించారు. గురువారం ఎన్నికల సాధారణ పరిశీలకులు జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్‌తో కలిసి వనపర్తిలోని చిట్యాల మార్కెట్ యార్డు గోదాంలో ఏర్పాటు చేయనున్న డిస్ట్రిబ్యూ షన్ సెంటర్‌ను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో పోలింగ్ సిబ్బందికి ఇవ్వా ల్సిన మెటీరియల్, రూట్ వారీగా వితరణకు అవసరమైన స్థలం, భోజనం తదితర ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారికి సూచించారు. అనంతరం వనపర్తి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలు 19/78, 20/78ను సందర్శించి ఓటర్లకు కల్పిస్తున్న కనీస మౌలిక సదుపాయాలను పరిశీలించారు. సౌకర్యాలపై సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూంను పరిశీలించారు. మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కేంద్రంలో రిజిస్టర్లు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

ఏర్పాట్లను పరిశీలిస్తున్న పరిశీలకుడు రుచేశ్ జైవన్షీ

రెండో విడుత ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

వనపర్తి కలెక్టరేట్‌లో సాధారణ పరిశీలకులు రుచేశ్ జైవన్షీ ఆధ్వర్యంలో వనపర్తి, గద్వాల జిల్లాలకు సంబంధిం చిన మైక్రో అబ్జర్వర్లను వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్, అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వార్, అపూర్వచౌహాన్, రెవెన్యూ నగేశ్ సమక్షంలో రెండో విడుత ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. కార్యక్రమంలో డీఎస్పీ వెంకటరమణ, ఇతర పోలింగ్ సిబ్బంది ఎన్నికల పరిశీలకుల వెంట ఉన్నారు.

13న ప్రత్యేక సెలవు

వనపర్తి, మే 2 : ఈనెల 13వ తేదీన జరిగే పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ రోజున అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలకు వేతనంతో కూడిన సెలవు మంజూరు చేస్తు న్నట్లు కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ గురువారం ప్రక టనలో తెలిపారు. పోలింగ్ కేంద్రంగా ఏర్పాటు చేసిన కార్యాలయం, సంస్థకు మే 12న సైతం సెలవు మంజూరు చేశామని, అలాగే ఎన్నికల విధుల్లో పాల్గొనే పోలింగ్ సిబ్బందికి కలెక్టరేట్‌లోని ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఓటు వేయడానికి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోస్టల్ బ్యాలె ట్‌కు దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులకు ఒక రోజు స్పెషల్ క్యాజువల్ లీవ్ మంజూరు చేసినట్లు తెలిపారు.

మద్యం పట్టివేత

ఎర్రవల్లి చౌరస్తా, మే 2: అక్రమంగా బెల్ట్‌షాప్‌లో మద్యం విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు కోదండాపూర్ పీఎస్ ఎస్సై స్వాతి తెలిపారు. ఎస్సై కథనం మేరకు.. మండలంలోని వల్లూరుకు చెందిన శివన్న గ్రామంలో మద్యం విక్రయిస్తుండగా.. గురువారం కోదం డాపూర్ పోలీసులు పట్టుకొన్నారు. మద్యం అమ్మడానికి ఎలాంటి అనుమతులు లేకపోవడంతో శివన్నపై కేసు నమోదు చేసి వారి వద్ద 8.3 లీటర్ల మద్యం స్వాధీనం చేసు కొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఉపాధి పనుల పరిశీలన

మల్దకల్, మే 2 : మండల కేంద్రంతోపాటు అమర వాయి, బూడిదపాడు గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలు చేస్తున్న పనులను గురువారం డీఆర్‌డీవో నర్సింగ్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కూలీలతో ప్రత్యే కంగా మాట్లాడారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున ఉదయం పూటనే పనులు చేయాలని సూచించారు. అలాగే ఉపాధి అధికారులు సూచించిన కొలతల ప్రకారం మాత్రమే పనులు చేయాలన్నారు. ఆనంతరం మల్దకల్‌లో ఉపాధి కూలీలు చేస్తున్న ఫీడర్ చానల్ పనులను పరిశీ లించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట ఎంపీడీవో హరికృష్ణ, ఉపా ధి అధికారులు ఉన్నారు.

దుకాణాలకు బహిరంగ వేలం

అయిజ, మే 2: పట్టణంలోని సింగిల్ విండో షాపింగ్ కాంప్లెక్స్‌లోని దుకాణాల అద్దెకు గురువారం బహిరంగ వేలం నిర్వహించారు. 16 దుకాణాలకు వేలం నిర్వహిం చగా, 35మంది రూ.25వేల దరావత్తును జమ చేసి వేలంలో పాల్గొన్నారు. గతంలో నెలకు రూ.40వేల అద్దె వస్తుండగా, ఈసారి నెలకు రూ.1,21,200 వచ్చేలా వేలంలో కైవసం చేసుకున్నట్లు చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, సీఈవో మల్లేశ్ తెలిపారు. 4 దుకాణాలకు సరైన అద్దె రాక పోవడంతో వాయిదా వేసినట్లు పేర్కొన్నారు. మొత్తం దుకాణాలకు అడ్వాన్స్‌గా రూ.7.85లక్షలు చెల్లించారని, నగదును డీసీసీబీ బ్యాంక్‌లో జమ చేశామని తెలిపారు. అద్దె గడువు పూర్తికాగానే తిరిగి చెల్లిస్తామన్నారు.

విద్యార్థులకు ఆర్థిక సాయం

విద్యార్థులకు ఆర్థిక సాయం అందజేస్తున్న ఉపాధ్యాయులు

అమరచింత, మే 2: పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలో చదివి ప్రతిభ చాటి 9.5 జీపీఏ సాధించి జిల్లాలో మూడో స్థానంలో నిలి చిన విద్యార్థిని తాస్లీమాబేగంతోపాటు మండల స్థాయిలో జీపీఏ సాధిం చిన, విద్యార్థులకు అమరచింత ఎత్తిపోతల సంఘం మాజీ అధ్యక్ష రాలు సౌజ్యస్వమ్మ ఆర్థిక సాయం అందజేశారు. గురువారం జెడ్పీ ఉన్నత బాలుర పాఠశాలలో ఎంఈవో భాస్కర్‌సింగ్ అధ్యక్షతన అభి నందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా 9.5 జీపీఏ సాధించిన విద్యార్థికి రూ.10వేలు, 8.8 జీపీఏ సాధించిన శ్రీకాంత్, వీరేశ్, శ్రీశాం త్‌లకు రూ.5 వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బలరాములు, స్వామి, రాములు, విమల, శ్రీని వాసులు తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి భరోసా

అలంపూర్, మే 2: ఐకేపీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ ఇటీ వల మృతిచెందిన గోకారి కుటుంబానికి అలంపూర్ ఐకేపీ కార్యాలయం సిబ్బంది భరోసా కల్పించి అండగా నిలిచారు. ఆర్థికంగా ఇబ్బంది పడు తున్న బాధిత కుటుంబానికి చందాల రూపంలో కొంత నగదు పోగు చేసి బాధితుడి భార్య ప్రశాంతి పేరు మీద బ్యాంకులో డిపాజిట్ చేసి అండగా నిలబడ్డారు. గురువారం బాధిత కుటుంబాన్ని ఐకేపీ రీసోర్సు పర్సన్లు పరామర్శించారు. కార్యక్రమంలో ఆర్పీలు ధనుంజయ, సుంకన్న, బాలరాజు, రాజేశ్వరి, మనీష తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

కొత్తకోట, మే 2 : పట్టణానికి చెందిన బీఆర్ఎస్ నాయకురాలు సుధారాణి ఇటీవలే గుండెపోటుతో మృతి చెందింది. గురువారం సుధారాణి చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పిం చారు. ఆయన వెంట జెడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, మాజీ జెడ్పీ టీసీ విశ్వేశ్వర్, సీడీపీ చైర్మన్ చెన్న కేశవరెడ్డి, విజయేంద్రర్‌రెడ్డి, ఖాజామైనుద్దీన్, నాగన్న సాగర్, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

వంతెన పూర్తి చేకయపోతే ఆమరణ దీక్షకు సిద్ధం

అయిజ, మే 2: పట్టణంలోని పెద్దవాగుపై నిర్మా ణంలో ఉన్న హైలెవల్ వంతెన పనులు ఈనెల 20లోగా పూర్తి చేయకపోతే సామూహిక ఆమరణ నిరాహార దీక్షలు చేపట్టేందుకు సిద్ధమవుతున్నట్లు అయిజ అఖిలపక్ష కమిటీ నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గురువారం పట్టణంలోని సమీకృత మార్కెట్ యార్డులో అఖిల పక్ష కమిటీ నాయకులు సమావేశం నిర్వహించి, వంతెన పనులు చేయించే దుకు తీసుకోవాల్సిన కార్యాచరణపై చర్చించారు. గతేడాది జూలై, 19న రూ.5.70కోట్లతో నాలుగు లైన్లతో హై లెవల్ వంతెన నిర్మాణ పనులకు శంకుస్థా పన చేసి పనులు ప్రారంభించారు. డిసెంబర్ నాటికి పిల్లర్లు పూర్తి చేసి శ్లాబ్ వేసి వదిలేయడంతో పట్టణ ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నా రని అఖిలపక్ష కమిటీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్‌అండ్‌బీ, విద్యుత్ శాఖల సమన్వయలో పంతోనే పనులు ఆలస్యమవుతున్నా యని విమర్శిస్తున్నారు. ఆరునెల ల్లోనే వంతెన పనులు చేయాల్సిన అధికారులు, కొత్తగా వచ్చిన ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో పనులు సాగడంలేదని పేర్కొన్నారు. ఈనెల 20లోగా వంతెన పనులు పూర్తి చేసి రవాణా సౌకర్యం అందు బాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.

మాట్లాడుతున్న నాగర్‌దొడ్డి వెంకట్రాములు

వ్యక్తికి గాయాలు

గోపాల్‌పేట, మే 2 : రోడ్డు ప్రమాదంలో వ్యక్తి గాయపడిన ఘటన మండలంలోని తాడి పర్తి వద్ద చోటు చేసుకున్నది. ఎస్సై హరిప్రసాద్ కథనం మేరకు..మండల కేంద్రంలోని బండ కాడి తండాకు చెందిన ముడావత్ రవినాయక్ గురువారం బైక్ పై జిల్లాకేంద్రానికి వెళ్లి పనులు ముగించుకొని తిరుగు ప్రయాణంలో తండాకు వస్తుండగా తాడిపర్తి వద్ద నాగర్‌కర్నూల్ నుంచి వనపర్తి వెళుతున్న ఆర్టీసీ బస్సు బైక్‌ను ఢీ కొట్టింది. ఈ ఘటనలో రవినాయక్ తీవ్రంగా గాయపడ్డాడు. ఘటనా స్థలానికి వెళ్లిన పోలీ సులు చికిత్స కోసం అతడిని వెంటనే 108లో వనపర్తి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం అక్కడి నుంచి హైదరా బాద్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. బాధితుడి తమ్ముడు గణేశ్ ఫిర్యాదు మేరకు డ్రైవర్ వాలునాయక్ పై కేసునమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

దావుత్కాన్‌పల్లిలో పోలింగ్‌బూత్ ఏర్పాటు

పాన్‌గల్, మే 2: మండలంలోని దావుత్కాన్‌పల్లి, ఆకులోనిపల్లి, ఆకు లోనిపల్లి తండాలకు కలిపి ఇటీవల నూతన ఎన్నికల పోలింగ్ బూత్ ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి అనుమతి లభించిందని డిప్యూటీ తాసీ ల్దార్ అశోక్ నాయుడు తెలిపారు. మండలంలోని 28గ్రామాల్లో 44,643 ఓటర్లగానూ 43 పోలింగ్ బూత్‌లు ఉన్నాయని తెలిపారు. ఓటర్ల సౌలభ్యం రీత్యా అయా గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు దావుత్కాన్ పల్లి, ఆకులోనిపల్లి, ఆకులోనిపల్లి తండాలకు కలిపి మరో పోలింగ్ బూత్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దీంతో మండలంలో ప్రస్తుతం 44పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నాయి. బీఎల్‌వోలు గ్రామాల్లో ఓటర్ స్లిప్‌లు గడువులోగా ఓటర్లందరికీ అందజేయాలని సూచించారు.

ముగిసిన కబడ్డీ పోటీలు

అలంపూర్, మే 2: మండలంలోని క్యాతూరులో ఈదమ్మ దేవర సందర్భంగా ఓపన్ కబడ్డీ పోటీలు నిర్వహించారు. రెండు రోజులుగా జరిగిన పోటీల్లో సుమారు 40టీంలు పాల్గొన్నాయి. గెలుపొందిన క్రీడాకారులకు దాతల సహకారంతో బహు మతులు అందజేశారు. ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ నర్సింహా అభినందించారు. కార్యక్రమంలో నరేందర్, తిరుమలేశ, పర శురాం, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులను అభినందిస్తున్న ఏజీపీ నర్సింహా

FORMAT C-1

Declaration about criminal cases

(As per the judgement dated 25th september,2018 of Hon'ble Supreme Court in WP (Civil) No, 536 of 2011 (Public interest Foundation &Ors. Vs. Union of India &Anr)

Name and Address of Candidate :**MANNE SRINIVAS REDDY, H.NO. 2-89, GURUKUNTA (V),NAWABPET (M), MAHABUBNAGAR DIST. TELANGANA –509340**

Name of Political Party : **BHARAT RASHTRA SAMITHI**

Name of Election : **HOUSE OF THE PEOPLE (LOKSABHA), 2024**

Name of Constituency : **11–MAHABUBNAGAR PARLIAMENTARY CONSTITUENCY**

I MANNE SRINIVAS REDDY a Candidate for the above-mentioned election declare for public information the following details about my criminal antecedents:

SL. No	FIR No.with name and address of Police Station	Case No. With name of the Court	Section of concerned acts/ Codes involved (give no.of the section,e.g section of IPC etc)	Brief description of offence	Whether charged have been farmed (mention Yes or No)	If answer against(e) above is yes, then give, the date on which charges were ramed	Whether any appeal/application for revision has been filed against the proceedings (Mention Yes or No)
1	2	3	4	5	6	7	8
01	NIL	NIL	NIL	NIL	NO	NIL	NO

MANNE SRINIVAS REDDY
Contesting Candidate for
11-Mahabubnagar Parliamentary Constituency

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899, 9640468899

NT-311840-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున